# ‘ప్రజా పాలన’తో సమస్యల పరిష్కారం

- ప్రజా పాలన దరఖాస్తులకు ఎలాంటి రుసుం లేదు
- అదనపు కలెక్టర్ రమేశ్



చేగుంటలో నిర్వహించిన ప్రజా పాలన సమావేశంలో మాట్లాడుతున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి

మెదక్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ప్రజా పాలనతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేశ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ప్రజా పాలన కార్యక్రమముపై సమీక్ష నిర్వహించారు. పజా పాలన నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా పాలన దరఖాస్తు ఎలాంటి రుసుము లేదన్నారు. ప్రతి వంద మందికి ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. మెదక్ జిల్లాలో ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం 10 ఎకరాల స్థల పరిశీలనకు ప్రభుత్వం ఆదేశించింద ని పేర్కొన్నారు. అమర వీరులకుటుంబాలు 250 గజాల ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేస్తామని పేర్కొన్నారు.

### ప్రజాపాలనను పకడ్బందీగా నిర్వహించాలి

మెదక్‌రూరల్/నర్సాపూర్/కొల్చారం/ వెల్దుర్తి/చేగుంట/అల్లాదుర్గం,డిసెంబర్ 26 : ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలని మెదక్ మండల స్పెషల్ అధికారి(జిల్లా మైనింగ్ అధికారి) జయరాజ్ అన్నారు. మంగళవారం మెదక్ మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీరాములు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ యమునతో కలిసి ప్రజాపాలనపై సమీక్ష నిర్వహించారు. అల్లాదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలనపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో ప్రజాపాలనపై సమావేశాన్ని నిర్వహించారు. కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గణేశ్ రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలనపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లతోపాటు ఆయా శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ప్రజాపాలనపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు. ప్రజాపాలనను విజయవంతం చేయాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. చేగుంట మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఆర్డీవో జయచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు.

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట, డిసెంబర్ 26 : ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భారతి అన్నారు. మండల ప్రత్యేకాధికారి నర్సయ్యతో కలిసి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన గ్రామసభలు, దరఖాస్తుల స్వీకరణపై ఎంపీపీ కార్యాలయంలో అవగాహన కల్పించారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు


నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 26 : నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి మంగళవారం నర్సాపూర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులు వేంకటేశ్వర్లు, ప్రకాశ్, బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

### జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సాపూర్, డిసెంబర్ 26 : మండల పరిధిలోని అచ్చంపేట్‌లో నల్లపోచమ్మ, ముత్యాలమ్మ, సీతాలమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ సంగీత, ఉపసర్పంచ్ లక్ష్మీఆంజనేయులు, బీఆర్‌ఎస్ లాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సత్యంగౌడ్, తౌంటవెంకట్, సుధాకర్ రెడ్డి, కృపాచారి, భిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ నేతల అన్నదానం

కొల్చారం, డిసెంబర్ 26 : నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి గెలుపుతో కొల్చారం మండల బీఆర్‌ఎస్ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. కొల్చారం మండలం అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ సునీతా వెంకట్‌గౌడ్, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ధన్‌రాజ్ నర్సాపూర్ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి విజయం సాధిస్తే కర్ణాటక రాష్ట్రంలోని గానుగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దగ్గర అన్నదానం నిర్వహిస్తానని మొక్కుకున్నారు. ఈ మేరకు మంగళవారం గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయస్వామి వారిని దర్శించుకుని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, రాజాగౌడ్, అంజనేయిలు, పాండరి, పశుపతి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


కొల్చారం : గానుగాపూర్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## పెండింగ్ చలాన్లు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26 : వాహనాల పెండింగ్ చలాన్ల రాయితీపై ప్రభుత్వం అనుమతి ఇచ్చినందును ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్షీశారద మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న 659 జీవో జారీ చేసిందన్నారు. ఈనెల 30 వరకు లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL., JUNIOR CIVIL JUDGE AT: MEDAK**
**O.S.No. 546 of 2023**

Between:
Palet Yesu
...Petitioner/ Claimant
AND
The Tahsildar Chegunta and Another
...Respondent No.1

**NOTICE**

To,
The Tahsildar Chegunta Mandal, Medak District.

Please take notice that the Petitioner/Plaintiff has filed the above case towards to declare as the legal heir of Smt. Paleti Chinna Pochhamma W/o. Late. Paleti Ramaiah and Paleti Ramaih S/o. Late Narsaiah. That this Hon'ble court was passed orders to publish this notice vide O.S.No. 546 of 2023 against you. The case is posted on 24-01-2024 at 10.30 A.M. on the said court. You are hereby called upon to be present personally or through advocate on the said date and filing which the matter will be decided in your absence the matter will be set exparte.
This notice through publication according to the orders of this Hon'ble Court vide O.S.No. 546 of 2023.

**//BY ORDER OF THE COURT//**
**Sd/- Vallakati Narsimulu**
Advocate
H.No. 2-88/1, Thogita Village,
Haveli Ghanapur Mandal,
Medak District.Cell: 8985559036



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


### పోక్సో కేసులో నిందితుడికి ఏడేండ్ల జైలు

మెదక్ అర్బన్ /తూప్రాన్, డిసెంబర్ 26: మైనర్ బాలికను అపహరించి అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఏడేండ్ల కఠినకారాగార శిక్ష, రూ. 50 వేల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి లక్ష్మీశారద తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ , తూప్రాన్ ఎస్సై శివానందం, మంగళవారం తెలిపారు. తూప్రాన్ పట్టణానికి చెందిన మహ్మద్ ముస్తాఫా బేగ్ అలియాస్ ముజ్జు (20) 2018లో బాలికకు మాయమాటలు చెప్పి అపహరించాడు. బాలికను చంపుతానని బెదిరించి, అసభ్యంగా ప్రవర్తించాడు. అనంతరం బాలికను సికింద్రాబాద్‌లో వదిలేసి పరారయ్యాడు. మైనర్ అదృశ్యమైన ఘటనపై బాలిక తల్లిదండ్రులు తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగు సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన మెదక్ సెషన్స్ కోర్టు నిందితుడికి ఏడేండ్ల జైలు, రూ. 50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

## కేవల్ కిషన్‌కు ఘన నివాళి


కేవల్ కిషన్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

చేగుంట/రామాయంపేట/పాపన్నపేట/నర్సాపూర్, డిసెంబర్ 26 : రామాయంపేట పట్టణంలోని కేవల్‌కిషన్ 63వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మహనీయుల విగ్రహాల వద్ద కేవల్ కిషన్ చిత్రపటానికి ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నివాళులర్పించారు. కేవల్ కిషన్ తన సొంత భూమిని నిరుపేదలకు వేలాది ఎకరాలను పంచి పెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. కామ్రేడ్ కేవల్‌కిషన్ వర్ధంతి సందర్భంగా పోలంపల్లి శివారులోని కేవల్ కిషన్ సమాధుల వద్ద మంగళవారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ నివాళుర్పించారు

### నివాళులర్పించిన సీపీఎం నాయకులు

కామ్రేడ్ కేవల్ కిషన్ వర్ధంతిని నర్సాపూర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నివాళులర్పించారు. పేద ప్రజలకు భూములు పంచిన మహాయోధుడు కేవల్ కిషన్ అని కొనియాడారు.

## వైభవంగా హనుమాన్ ప్రతిష్ఠాపన మహోత్సవాలు


రామాయంపేటలో చిన్నారులతో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

రామాయంపేట, డిసెంబర్ 26 : రామాయంపేట పట్టణంలోని హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన శోభాయాత్ర ఘనంగా జరిగింది. మంగళవారం పట్టణంలోని పాండుచెర్వు కట్ట వద్ద నుంచి శోభాయమానంగా యాత్ర కొనసాగింది. ఈ శోభాయాత్రకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై ఊరేగింపులో పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, సావిత్రిబాయి పులే ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యం హాజరయ్యారు. ఈయాత్ర హనుమాన్ ఆలయం నూతనంగా నిర్మిస్తున్న మెదక్ రోడ్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నది. మూడు రోజులపాటు శోభాయాత్ర వైభవంగా నిర్వహించనున్నామని, ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## గురుపీఠం నిర్మాణానికి రూ. 12 లక్షల విరాళం

శివ్వంపేట, డిసెంబర్ 26 : మండల పరిధిలోని గూడురులో హైకోర్టు సీనియర్ న్యాయవాది, గురుపీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దత్త మహరాజ్, షిర్డీ సాయిబాబా ఆలయాలకు మంగళవారం దత్తజయంతిని పురస్కరించుకొని ట్రస్టు సభ్యులు రాజ్యం భిక్షపతియాదవ్, నోముల హనుమంత్‌గుప్తా కలసి రూ. 12లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఆలయాల నిర్మాణాలకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. దత్తజయంతిని పురస్కరించుకొని గురుపీఠం వేద పండితులు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గురుపీఠం బాలాలయంలో గురుపీఠ పాదుకలకు అభిషేకం, అర్చన, మంత్రపుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, డిసెంబర్ 26 : మండలంలోని వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన అనిత (36) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందింది. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నేతలతో కలిసి మంగళవారం బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలు కూతురుకి రూ.25 వేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సర్పంచ్ అనిల్‌కుమార్ మృతి చెందిన అనిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఉపసర్పంచ్ శేఖర్ ఉన్నారు.

## ఘనంగా పల్లకీ సేవ

పాపన్నపేట, డిసెంబర్ 26 : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవానీమాత సన్నిధిలో మంగళవారం పల్లకీసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుపాయల చైర్మన్ సతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఊరేగింపు చేపట్టారు.